# నిండు జాబిలి



హిమజశ్రీ

SAI SPOORTHI PUBLICATIONS

NINDU JABILI

@ Copy Rights are Reserved By Writer

HIMAJA SHREE REDDY

Published : Jan 2016

**Author :**

**HIMAJA SHREE REDDY**

**Layout & Cover Page :**

**AMAREDNDER REDDY N**

**Send your Feed back as a Mail :**

himaja.writer143@gmail.com

**Price :**

Rs. 45 - 00

డియర్ రీడర్స్....

ఈ పుస్తకం ఓ కొత్త ప్రపంచంలోకి ప్రయాణం

ఇక్కడ బంధాల సంకెళ్లు లేవు... స్వేచ్ఛా ప్రపంచం...

ఒక సీతాకోక చిలుక ప్రతి పువ్వునూ తాకి మకరందాలను

గ్రోలినట్లు... ఉండే సరికొత్త ప్రపంచం.

ఈ ఆలోచన ఆదర్శాలకు అడ్డుకట్టగా భావిస్తే...

క్షమించండి.



ఈ పుస్తకం మీ కోసం కాదు...

మీ

హిమజ శ్రీ

మీ సలహాలు సూచనలను ఇక్కడ తెలియజేయండి...

himaja.writer143@gmail.com

# ఓ సరికొత్త ప్రపంచంలోకి...

ఉదయం తెల్లవారుతూనే ఫిట్‌నెస్‌పాట్లు, చెమటలు కక్కే శ్రమపడే మనకు స్నానం గుర్తుకు వస్తుంది. అది ముగించే సమయానికే ఆఫీస్ సమయం దగ్గర పడుతుంది. గంటలపాటు విసిగించే పొగ. పిచ్చెక్కించే హారన్ శబ్ధాలు, అక్కడక్కడా పలకరించే నో ఎంట్రీలు, ఎప్పుడూ అడ్డుపడే రెడ్‌సిగ్నల్స్...ఇన్ని దాటుతున్నా...ఇంత సాధించినా...సెకండ్ల ముళ్ళను కూడా ఆపలేని మనం ఉదయం బాస్ చదివే అష్టోత్తర శతనామావళి వినక తప్పదు. యాంత్రికంగా పని చేసే యంత్రాల మధ్య జీవం ఉన్న మరమనిషి.

ప్రతీ క్షణం టెన్షన్స్..ఉదయం సాయంత్రం పనుల గురించి, సాయంత్రం రాబోవు ఉదయం గురించి... లావాను అడుపులో దాచుకున్న అగ్నిపర్వతంలా ముఖం పెట్టి...మేమేదో లోకాన్ని ఉద్ధరిస్తున్నమన్నట్టు మొహం పెట్టి పనిలో నిమగ్నమయ్యే మనుషుల నుండి, ప్లాస్టిక్ నవ్వులు పూయించే మాస్కులకు దూరంగా...సమయం సర్దుబాట్లు, స్వేచ్ఛలే తప్ప ఆంక్షలు లేని ఓ లోకంలోకి ఈ క్షణం మనం ప్రయాణిద్దాం...నా వెంట రండి.

ఇక్కడ ఆకలి కేకలు లేవు, బంధాల విలువలు లేవు, రెక్కలు కట్టుకున్న మనసులకు మాలిన్యాలు తెలియని వెన్నెల వెలుగులలో మయూరంలా విహరిద్దాం. ఇదో ఊహాలోకం...నాదైన ఓ ప్రపంచం... మనిషికి మనసుకి తేడా లేని ఓ స్థితిలో పర్సనాలిటీ ముసుగును తొలగించుకొని ఓ మనిషి ఒంటరి స్థితిలో...ఆలోచనలు ఆకారాలు తొడుక్కొని విహరిస్తే... ఇదే ఓ అందమైన ఊహ... నిజం కాని ప్రపంచం... నిజం చేయకూడని ప్రపంచం... ఇటువంటి లోకంలో చిలిపి ఊహలు సీతాకోకచిలుకలుగా విహరించగా... ఈ కొత్త ప్రపంచంలోకి అడుగు పెట్టేద్దాం.. రండి...

సూర్యకిరణాలు చూడలేని విహంగాలకు, సువాసన తెలియని కుసుమాలకు, తేనియల మధురిమ తెలియని పిపీలకాలకు...ఇక్కడ ప్రవేశం లేదు. ఇదో స్వేచ్ఛాయుత ఊహాప్రపంచం. ఈ నిబంధలన గోడవలకు దూరంగా... కృత్రిమత్వం వదిలించుకొని, యాంత్రికతకు సెలవులిచ్చి ఓ తియ్యని అనుభూతి కోసం... మీ కోసం మనదైన ఊహాలోకం ఎదురుచూస్తుంది. ముందడుగు వేయండి...

మీ...

హిమజ శ్రీ

డియర్ రీడర్స్....

ఈ పుస్తకం ఓ కొత్త ప్రపంచంలోకి ప్రయాణం

ఇక్కడ బంధాల సంకెళ్ల లేవు... స్వేఛ్ఛా ప్రపంచం...

ఒక సీతాకోక చిలుక ప్రతి పువ్వునూ తాకి మకరందాలను గ్రోలినట్లు...

ఉండే సరికొత్త ప్రపంచం.

ఈ ఆలోచన ఆదర్శాలకు అడ్డుకట్టగా భావిస్తే...

క్షమించండి.

ఈ పుస్తకం మీ కోసం కాదు...

మీ

హిమజ శ్రీ

# పురివిప్పిన మయూరం



బంగారు రంగులో మెరిసిపోతున్న నా శరీరంపై చిరు చినుకుల్లా పడుతున్న నీటిబిందువులు అయిష్టంగా నా స్పర్శనుండి జారిపోతున్నాయి...విరహ సెగలతో వేడెక్కిపోతున్న నీటి చుక్కలు నాపై ఉండగానే ఆవిరవుతున్నాయి. మరికొన్ని నడుము ఒంపుని దాటుకొని పరుగులు తీస్తున్నాయి. వాటి ఉత్సాహం ఎక్కడి వరకు చేరుకోవాలనో...ఏ గమ్యం చేరాలనో మరి. బాత్‌రూంలో ఉన్న అద్దం నా అందాలను కళ్ళు ఇంతై చూస్తుంది సిగ్గులేకుండా...

ఇంతకాలం ఎంతో బాధ్యతగా కాపాడుకుంటున్న ఈ పరువాల పాలపొంగులను కొల్లగొట్టేందుకు, ఉట్టి మీద దాచిన నా పడచుసుగల వెన్నలను దొంగిలించేయాలనీ, విరహపు తోటలో పూయించిన పువ్వులోనున్న తేనెలను తన సొంతం చేసుకునేందుకు చెరుకుగడ పట్టుకున్న మన్మధుడు సిద్ధంగా ఉన్నాడేమో...ఎన్ని చోట్ల తన ప్రతాపం చూపి నన్ను చిత్తు చేసి నా కన్నెకోటలో పాగా వేసేందుకు సిద్ధమయ్యాడో...ఎన్ని అల్లర్లను తన మనసులో చిత్రించుకొని ఊసులాడనున్నాడో...

“ మధూ...ఇంకెంత సమయం అక్కడే ఉంటావే...?”

“ఆ...అమ్మా వస్తున్నా..”

అద్దం ముందు వడ్డించిన విందును తనివితీరా చూసుకుంటున్న నా ఊహల్లో నుండి తేరుకొని డోర్ మీద ఉన్న చీర కట్టుకొన్న కనిపించీ, కనిపించని అందాలను దాచుకొని దాగుడుమూతలు ఆడుతూ ఆ మన్మధుడిని ఇంకా కవ్విస్తుంటే...చిలిపి నవ్వు నా పెదవుల్లో తొణికింది. మరోసారి తనివి తీర వదల లేని బంధాన్ని వదిలిపోతున్నట్లు అద్దం ముందు

ఉన్న కుంకుమ పెట్టుకొని బాత్‌రూమ్ నుండి బయటుకు అడుగు పెట్టాను.

" మధూ..." ఆప్యాయంగా పకలరించింది నా చిన్ననాటి స్నేహితురాలు రేఖ.

" నేను మాట్లాడనే..." మొహమాటం లేకుండా

" పెళ్ళి అయితే నేను లేకుండా అయిందేమో గానీ, ఈ రాత్రికి మాత్రం...బావని నేను వదలను.." కవ్వించింది కొంటెగా కన్నుగీటుతూ.

" అందరూ ఎలా ఉన్నారు...అమ్మా..నాన్న..తమ్ముడు..." టాపిక్ మార్చింది చాల్లేగానీ.

ఎంత చూసినా ఆ చుట్టుపక్కల్లో కనిపించలేదు..ఎక్కడున్నాడో...ఏం చేస్తున్నాడో...ఆత్రం తెలియకుండా వెతికినా ఫలితం కనిపించలేదు. సాకేత్ పరిచయం లేకున్నా అమ్మానాన్నలు సెట్ చేసిన మ్యాచ్. అంతా కొత్తకొత్త అనుభూతులు. ఓ పక్క భయం, మరోక పక్కన ఆనందం..నా మనసులో విరహం చంద్రుడిని ఆహ్వానించేసింది. రేఖ దగ్గరుండి అలంకరించింది.

" మధూ..నన్ను రమ్మంటావేంటి.." బుగ్గమీద చుక్క పెడుతూ చెవిలో గుసగుసలాడింది. చిరుకోపంతో చూశాను.

" ఇక్కడ కాదు...గదిలో పూయించు గులాబీలు బుగ్గల్లో..." రేఖ మరీ కవించేస్తుంది.

" ఇక పదా..." చేతిలో పాలగ్లాస్‌తో సహా రూమ్‌లోకి పంపించేసి గడియ వేసిన శబ్ధం స్పష్టంగా వినగలిగాను.

సాకేత్ మంచం దగ్గర నుండి దగ్గరగా వచ్చేస్తున్నాడు..గుండెల్లో వేగం మరింత పెరిగింది...

"మధూ..." ఆ పిలుపులో ఏదో వెచ్చదనం..నా పేరు చాలా బాగుందనిపించింది.

నా భుజం రెండు భుజాలపై తన చేతులు వేసి మంచం దగ్గరగా చేర్చాడు..భయం స్థానంలో ఏదో ప్రియమైన తీపి పులకింత...తనువంతా వ్యాపించేస్తుంది. తన పెదవులు నా పెదవులతో అల్లుకున్నాయి మా మధ్య బంధంలా...దగ్గరగా కౌగిలిలో కరిగిపోవాలని నా మనసు మరీ గోల చేస్తున్నవేళ...ఈ కన్య మనసులో ఉన్న భావం ఏ కావ్యం వివరించలేదుగా... నడుముచుట్టూ మరింత పట్టుబిగించాడు...నా వలపులో ఉన్న మధురిమను తనివితీర ఆస్వాధిస్తున్న ఈ మొదటిముద్దు కన్యత్వాన్ని, నాలో గూడు కట్టుకున్న విచిత్రభయాన్ని కరిగించేశాడు.

కిటికీలో నుండి మా సంపెంగపొద వైపు నుండి వచ్చిన గాలులు మత్తుగా సువాసనలు నింపుకొని రెట్టింపు ఉత్సాహాన్ని కలిగించి గిలిగింతలు పెడుతున్నాయి. మన్మధమాయేమో...ఒంటి నిండా పాకే పరవశం సముద్రతరంగాల్లా...బడలిక లేని శ్రమలో కోరికల సర్పాలు బుసలు కొడుతున్నాయి. చేతులు హిమాలయాలను ఆక్రమించేసాయి...కాదనలేని హాయికి అలవాటు పడింపడిందేమో...తెలియని మచ్చిక చేసుకున్న మధనుడి తాపం శిఖరాలకు చేరాయి. తమకు స్వేచ్ఛకావాలనీ కోరుకున్నాయో...ఆ మౌనభాష తనకే అర్థమయి...పాలరాతి శిల్పంలా తనువంతా తన సొంతమైయింది నాదంటూ లేకుండా...

నడుము సంపెంగను తన బాహుబంధాల్లో బంధించేసి సుమతల్పాన్ని చేర్చాడు. చెల్లా చెదురుగా అల్లుకున్న మల్లెలు తమ సుగంధాన్ని కోల్పోయాయేమో...తాపపు అగ్నిలో శృంగారపు అగరుధూపాలు విస్తరించేశాయి. ఏ అడ్డులేని స్వేచ్ఛలో...బంగారు ఛాయలో

ఉన్న నాభి చుట్టూ ముద్దుల తుఫాను...మధనకుసుమంలో తేనెల సునామీని సృష్టించే యత్నంలో నా యదపొంగుల హిమాలయాల ఎత్తులు పెరుగుతున్నా, ఆపలేని నా భావాలు ఎంత ఆపినా ఆ కోకిల కువకువలను నా గొంతులో దాచడానికి వీలుపడలేదు.

చేతులు తన తలను మరింత అదిమిపట్టేసాయి నా ప్రమేయం లేకుండానే అదే స్థితిలో ఉండాలని కోరిక కాబోలు. ఆశల భారం – సిగ్గుల మొగ్గలు వేసాయోగానీ, ఆ మధుర ఘట్టాన్ని కనులారా చూడలేకపోయాయి...నా బాహుబంధిలో మన్మధుడు తన సుమశరంతో సిద్ధమయ్యాడేమో శృంగారపు యుద్ధం చేయడానికి, తన చేతిలో ఓడిన కన్నెతనం సిగ్గుతో ముడుచుకుపోతుంటే...ఏదో వింత సరిగమలు.

ఉదయం నీరెండ వెచ్చదనం తగిలిన పులకింత కలిగిన సయ్యాటలాడే సూరీడిని ఏ కలువపువ్వు విచ్చుకోనంటుంది...తేనెలను తాగేందుకు వచ్చిన తుమ్మెదజోరు కాదనలేని హాయి కలిగిస్తూ కన్నెత్వపు బహుమతిని మనసారా అందుకొని అలసిన తుమ్మెద సేద తీర్చుకుంటున్నట్లు నా యద వంపుల దగ్గరకు చేరగానే...ఆ పులకింతల ఆవిరులు తగిలి కవ్విస్తున్నాయి...చిరు చెమట బిందువులు పర్వతసానువులలో తాకింది వెచ్చగా...

కండరాలు తేలిన ఆ శరీరం కిటికిలో నుండి వస్తున్న కొద్దిపాటి వెన్నెలలోనూ...చిరు చెమటలే ముత్యాలై అలంకరించిన నా శృంగార మధనుడి పూజచేస్తున్నాయి. ఇదంతా ఏమీ గమనించనట్లు కళ్ళు మూసుకున్న...ఆ పరవశాన్ని తలుచుకుంటూనే..నిద్ర నటిస్తూ...ఈ వెచ్చని మధురమైన రాత్రి నా మనసు సీతాకోకచిలుకలా మారి...స్వర్గపు అంచులలో విహరిస్తుంది. నా ఎర్రని పెదవులు తన స్పర్శ కోరుకుంటున్నాయి..మరింతగా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Nindu+Jabili**

* * *